
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

యాదాద్రి భువనగిరి

5

బుధవారం 10 జనవరి 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.100	160	180
సూర్యాపేట	రూ.95	140	160
నల్లగొండ	రూ.97	141	160

ఉష్ణోగ్రత గరిష్ఠం 27.5 । కనిష్ఠం 17.4



పాఠశాలల నిధులు

విద్యుత్ బిల్లులకే సరి

- సర్వశిక్ష అభియాన్ నుంచి ఏటా స్కూల్ గ్రాంట్స్‌గా రూ.25వేలు
- అందులో అత్యధికం విద్యుత్ బిల్లుల చెల్లింపులకే
- చాక్‌పీస్‌లు, రికార్డులు, ఇతర అవసరాలకు సరిపోని నిధులు
- ప్రధానోపాధ్యాయులపై ఆర్థిక భారం
- ఉమ్మడి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టుకు 240 పాఠశాలలు ఎంపిక

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపునకు ప్రత్యేక నిధులు లేకపోవడంతో స్కూల్ గ్రాంట్స్‌ను వినియోగిస్తున్నారు. అయితే స్కూల్ గ్రాంట్స్ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వస్తుండటంతో ఈ మొత్తం విద్యుత్ బిల్లుల చెల్లింపులకే సరిపోతోంది. ఫలితంగా పాఠశాల నిర్వహణకు నిధులు లేక ప్రధానోపాధ్యాయులు సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- కోదాడ

ప్రతీ విద్యాసంవత్సరంలో సర్వశిక్షా అభియాన్ నుంచి ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు స్కూల్ గ్రాంట్స్ విడుదలవుతుంటాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను అనుసరించి రూ.10వేల నుంచి రూ.25వేల వరకు నిధులు మంజూరవుతాయి. ఒక్కో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యుత్ వినియోగం సుమారు 100 నుంచి 150 యూనిట్ల వరకు ఉంటుంది. అదే ఉన్నత పాఠశాలల్లో తరగతి గదులను అనుసరించి విద్యుత్ వినియోగం 200 నుంచి 600 యూనిట్ల వరకు ఉంటుంది. అయితే ప్రభుత్వ పాఠశాలలు వినియోగించే విద్యుత్ గృహ వినియోగ స్లాబ్‌లో కాకుండా, కమర్షియల్ స్లాబ్‌లో ఉండటంతో విద్యుత్ యూనిట్ చార్జీలు అధికం. గృహ వినియోగదారులకు 100-200 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తే 0-100 యూనిట్లకు రూ.3.40, 101-200 యూనిట్లకు రూ.4.80, 200 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగిస్తుంటే 0-200యూనిట్లకు రూ.5.10, 201-300 యూనిట్లకు రూ.7.70, 301-400యూనిట్లకు రూ.9, 401-800 యూనిట్లకు రూ.9.50 చెల్లించాలి. అయితే ప్రభుత్వ పాఠశాలలు కమర్షియల్ విభాగంలో ఉండటంతో 50 యూనిట్లకు పైగా వినియోగిస్తే 0-100 యూనిట్లకు రూ.8.50, 101-300 యూనిట్లకు రూ.9.90, 301-500 యూనిట్లకు రూ.10.40, 500పైగా యూనిట్లకు రూ.11 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. 100-150 యూనిట్ల విద్యుత్‌ను వినియోగించే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు నెలకు రూ.850 నుంచి రూ.1,275 చెల్లించాల్సి వస్తోంది. అదే 200-600 యూనిట్లు వినియోగించే ఉన్నత పాఠశాలలు నెలకు రూ.1,980 నుంచి రూ.6,600 విద్యుత్ బిల్లుగా చెల్లించాల్సి వస్తోంది. అంటే విద్యాసంవత్సరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు రూ.8500-రూ.11,275, ఉన్నత పాఠశాలలు రూ.19,800-రూ.66,00 విద్యుత్ బిల్లుగా చెల్లించాల్సి వస్తోంది.

అయితే స్కూల్ గ్రాంట్స్ సర్వశిక్షా అభియాన్ నుంచి గరిష్ఠంగా రూ.25వేలు మాత్రమే మంజూరు అవుతుండగా, వచ్చిన నిధులు విద్యుత్ బిల్లులకే సరిపోతోందని, పాఠశాల నిర్వహణకు అవసరమయ్యే చాక్‌పీసులు, స్టేషనరీ, రికార్డులు, పాఠశాల ఇతర అవసరాలకు సరిపోవడం లేదని గగ్గోలు పెడుతున్నారు. విద్యుత్ బిల్లులను స్కూల్ గ్రాంట్స్‌తో సంబంధం లేకుండా మంజూరు చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే గురుకుల పాఠశాలల్లో నెలకు విద్యుత్ బిల్లులు సుమారు రూ.7వేల నుంచి రూ.10వేల వరకు వస్తోందని, ప్రభుత్వం రెండు నెలలకు ఒకసారి, కొన్ని సందర్భాల్లో నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉంటుండటంతో ఇబ్బందులు పడుతున్నామని గురుకులాల ప్రిన్సిపాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కమర్షియల్ స్లాబ్ మారిస్తే భారం తప్పుతుంది




పాఠశాలల విద్యుత్ కేటగిరీని కమర్షియల్ స్లాబ్ నుంచి డొమెస్టిక్ పరిధిలోకి మార్చాలి. అప్పుడే విద్యుత్ బిల్లులు తక్కువగా వస్తాయి. అంతేగాక బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలి. దీంతో సర్వశిక్ష అభియాన్ నిధులను పాఠశాల నిర్వహణకు వినియోగించుకునేందుకు వీలవుతుంది. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. ఎంపిక చేసిన పాఠశాలల్లోనే గాక, అన్ని పాఠశాలల్లో సోలార్ ప్రాజెక్టును అమలు చేస్తే బాగుంటుంది.

- సలీం షరీఫ్, కోదాడ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



సోలార్ విద్యుత్‌పై ప్రభుత్వం దృష్టి

విద్యుత్ బిల్లుల నుంచి పాఠశాలలకు ఉపశమనం కలిగించేందుకు 'మన ఊరు-మన బడి' కింద సోలార్ పవర్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 2023-24 విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలోని 4,234 ప్రభుత్వ పాఠశాలలో సుమారు 240పాఠశాలలను సోలార్ పవర్ విద్యుత్ ప్రాజెక్టుకు ఎంపిక చేసింది. అంతేగాక ఉమ్మడి జిల్లాలోని 33 మోడల్, 45 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మూడు సెంట్రల్ స్కూల్స్ మొత్తం 81పాఠశాలలను ఈ ప్రాజెక్టుకు ఎంపిక చేసినట్లు సమాచారం. సూర్యాపేట జిల్లాలో 80 పాఠశాలలు సోలార్ పవర్ ప్రాజెక్టుకు ఎంపికయ్యాయి. ఎంపికైనా పాఠశాలలో విద్యార్థులు, తరగతి గదుల సంఖ్యను అనుసరించి 2కేవీ నుంచి 10కేవీ వరకు సోలార్ పవర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తేనుంది. అయితే ఈ విద్యాసంవత్సరంలో సోలార్ పవర్ పరికరాలు రాకపోవడంతో అమలు కాలేదు. 2024-25 విద్యా సంవత్సరంలోనైనా అమలులోకి వచ్చి, తమపై విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా, సోలార్ విద్యుత్ ప్రాజెక్టుకు ఎంపికకాని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరంలోనైనా తమ పాఠశాలలను ఎంపిక చేసి విద్యుత్ బిల్లుల భారం నుంచి తప్పించాలని కోరుతున్నారు.



అటవీ జంతువులు ఉచ్చులు,వలలకు చిక్కకుండా చర్యలు

స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు

వన్యప్రాణులు

ఉచ్చులో పడకుండా

నల్లగొండ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని ఆరు అటవీ రేంజ్‌ల పరిధిలో వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. వన్యప్రాణులను రక్షించడంతోపాటు అటవీ సంపదను కాపాడేందుకు శాఖ పూనుకుంది. రాష్ట్ర అటవీశాఖ ఆదేశాలతో జిల్లాలో క్యాచ్ ది ట్రాప్ (ఉచ్చును తప్పించేలా) పేరుతో ఆ శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. అందులో భాగంగా 10 రోజులుగా అటవీశాఖ సిబ్బంది అడవులను జల్లెడపడుతున్నారు. అడవుల్లో జంతువుల వేట కోసం ఏర్పాటు చేసిన వలలు, ఉచ్చులు, విద్యుత్ తీగలు, విష పేలుడు పదార్థాలను గుర్తించి తొలగిస్తున్నారు. అంతేగాక వన్యప్రాణులకు హాని కలిగిస్తున్న వేటగాళ్లు ఎవరో తెలుసుకునేందుకు అధికారులు ఉపక్రమించారు. అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టి వన్యప్రాణులకు ప్రాణహాని కలిగే వలలు, ఉచ్చులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఇప్పటికే దేవరకొండ రేంజ్ పరిధిలో వన్యప్రాణుల పట్టేందుకు ఏర్పాటు చేసిన వలలు, 800మీటర్ల తీగలు, ఐదు ఉచ్చులను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు.

ఆరు ఫారెస్ట్ రేంజ్‌ల పరిధిలో

నల్లగొండ జిల్లాలో మొత్తం ఆరు రేంజ్‌ల పరిధిలో 62వేల హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఒక్క దేవరకొండ రేంజ్ పరిధిలో జంతువుల దాహార్తిని తీర్చేందుకు దాదాపు 40 సాసర్ పిట్లను ఏర్పాటు చేశారు. మిగతా రేంజ్‌ల పరిధిలో నీటి గుంతలు, కాల్వల వద్దకు నీటి కోసం వన్యప్రాణులు వస్తుంటాయి. వేటగాళ్లు ఆయా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉచ్చులు, వలలు ఏర్పాటు చేస్తుంటారు. వన్యప్రాణులను వేటాడటం నిషేధం. వేటగాళ్లు ఎక్కువగా అడవి పందులు, కుందేళ్లను వేటాడుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అలాగే రైతులు అటవీ జంతువుల నుంచి పంట పొలాలను కాపాడుకునేందుకు వలలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ, పంట పొలాల వద్ద వలలు ఏర్పాటు చేయవద్దని అటవీ సిబ్బంది రైతులకు సూచిస్తున్నారు. వన్యప్రాణులను వేటాడే వారి సమాచారం ఇచ్చిన వారికి తగిన రివార్డులు ఇస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అటవీ జంతువుల వేటను నిషేధించారు.

వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ అధికారుల ఆదేశాలు, సూచనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు కార్యాచరణ రూపొందించాం. అదేవిధంగా అటవీ ప్రాంతంపై పూర్తిగా నిఘా ఏర్పాటు చేశాం. 'క్యాచ్ ది ట్రాప్' కార్యక్రమంలో భాగంగా అడవుల్లో జంతువుల కోసం ఏర్పాటు చేసిన వలలు, ఉచ్చులను తొలగిస్తున్నాం. పలు చోట్ల ఇప్పటికే తీగలతోపాటు ఉచ్చులను కూడా స్వాధీనం చేసుకున్నాం.

- సర్వేశ్వర్‌రావు, నాగార్జునసాగర్ డివిజన్ ఫారెస్ట్ అధికారి





కోర్టు భవనాల్లో వసతులు కల్పించాలి

జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు



జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజుతో సమావేశమైన కలెక్టర్

భువనగిరి టౌన్, జనవరి 9: జిల్లాలోని కోర్టు భవనాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఏ.జయరాజు అన్నారు. మంగళవారం ప్రధాన న్యాయాధికారిని కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు చర్చించారు. భువనగిరిలో జిల్లా కోర్టు భవనాల సముదాయ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలానికి హద్దులు నిర్ణయించి చదును చేయాలని ప్రధాన న్యాయమూర్తి సూచించారు. ప్రస్తుత జిల్లా కోర్టు ఆవరణ ఆధునికీకరణ, పూర్తిస్థాయి మౌలిక వసతులను కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. యాదగిరిగుట్టకు మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టును తాత్కాలిక బీసీ సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఇందుకోసం అవసరమైన మరమ్మతులు చేయించాలని, శాశ్వత భవన నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ప్రధానన్యాయాధికారి చేసిన సూచనకు కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అలాగే జిల్లాలోని అన్ని కోర్టు భవనాల్లో వసతులు కల్పించాలని, ఇందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి కలెక్టర్‌కు వివరించారు. సమస్యలన్నింటినీ పరిష్కరించి కోర్టుల నిర్వహణకు జిల్లా పాలనాయంత్రాంగం తరఫున పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అన్నారు. సమావేశంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె మారుతీ దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య పాల్గొన్నారు.

పకడ్బందీగా కంప్యూటరీకరణ చేయాలి

హనుమంతు కే.జెండగే



అడ్డగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో 'ప్రజాపాలన' దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

వలిగొండ, జనవరి 9: ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేసేటప్పుడు తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఏఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో ఆ వివరాలన్నీ నమోదు చేయాలన్నారు. గడువులోగా కంప్యూటరీకరణ పూర్తి కావాలని, దరఖాస్తు నమోదు అనంతరం దరఖాస్తులను తిరిగి జాగ్రత్తగా భద్రపర్చాలన్నారు. కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో గీతారెడ్డి, ఏపీవో కేదారీశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా నమోదు చేయాలి

అడ్డగూడూరు: దరఖాస్తులను తప్పుల్లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన 'ప్రజాపాలన' దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రకియను పరిశీలించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల స్టాక్ వివరాలు తెలుసుకున్నారు. ఆయనవెంట ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ప్రేమలత, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.



'స్థానిక' నేతలపై



నజర్



- ఎన్నికల్లో కీలకం కానున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు
- లోక్‌సభ ఎన్నికల్లోగా బలపడేందుకు ప్రధాన పార్టీల సన్నాహాలు
- సీనియర్ నేతలతో ఎమ్మెల్యేల సమావేశాలు
- రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహాలు

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరోవైపు ఫిబ్రవరి నెలలో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తవుతోంది. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అదేవిధంగా మండల, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలు, పీఏసీఎస్‌ల ఎన్నికలు కూడా రానున్నాయి. లోక్‌సభతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. ఎన్నికల సంవత్సరంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలకం కానున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలంతా గతంలో పార్టీని వీడిన ప్రజాప్రతినిధులను, మాజీ ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి, యాదాద్రి)

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాల్లోని స్థానిక సంస్థల్లో 90శాతం మేర బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులే ఉన్నారు. మెజార్టీ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీల్లో బీఆర్ఎస్ హవా ఉంది. స్థానిక సంస్థల్లో బలపడితేనే వచ్చే ఎన్నికల్లో విజయం సులువు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌ను పటిష్టం చేసేందుకు అధికార పార్టీ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు సీనియర్ నేతలతో ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. గ్రామ, మండల, జిల్లా కమిటీల్లో చురుకైన ప్రాత పోషించే వారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. కాంగ్రెస్ జిల్లా కమిటీ(డీసీసీ) కార్యవర్గాలను కూడా త్వరలో ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలను తమవైపునకు తిప్పుకునేందుకు ఎమ్మెల్యేలు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ సైతం రానున్న అన్ని ఎన్నికల్లో సత్తా చాటాలని, పార్టీ కేడర్‌ను కాపాడుకునే పనిలో నిమగ్నమైంది. ఈ మేరకు నియోజకవర్గాల వారీగా ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహిస్తోంది. అయితే లోక్‌సభతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించాలంటే పార్టీని మరింత బలోపేతం చేయాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిస్తున్నారు. ఇక రాష్ట్రంలో 10సీట్లు కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్ఠానం నేతలకు దిశా నిర్దేశం చేసింది. ఈ నేపథ్యంలో పార్టీని స్థానికంగా మరింత బలోపేతం చేసేందుకు త్వరలో పదాధికారులను మార్చే అవకాశం ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న జిల్లా కమిటీల పదవీకాలం కూడా ముగియడంతో, నూతన సారధిని నియమించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్థానికంగా పార్టీని పటిష్ఠం చేసేందుకు అనుబంధ సంఘాలతో బీజేపీ సమావేశాలు నిర్వహిస్తోంది.

తెరపైకి 'పుర' అవిశ్వాసాలు

ప్రభుత్వం మారడంతో మరోసారి మునిసిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు తెరపైకి వచ్చాయి. ఇప్పటికే నల్లగొండ మునిసిపాలిటీ ఛైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో పదవి కోల్పోవాల్సి వచ్చింది. త్వరలో నూతన పాలక మండలి ఏర్పాటు కానుంది. యాదాద్రి జిల్లాలోని పలు మునిసిపాలిటీల ఛైర్మన్‌లు, వైస్‌ఛైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతూ కలెక్టర్ వినతిపత్రాలు ఇచ్చారు. ప్రభుత్వం మారడటంతో అవిశ్వాస తీర్మానంపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పట్టుపడుతున్నారు. భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట మునిసిపాలిటీల్లో అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టాలని కలెక్టర్‌కు కౌన్సిలర్లు విన్నవించారు. దీంతో భువనగిరిలో ఈ నెల 23న ప్రత్యేక సమావేశానికి నోటీసులు జారీ అయ్యాయి. ఆలేరు, చౌటుప్పల్, యాదగిరిగుట్ట మునిసిపాలిటీలపై కూడా జిల్లాయంత్రాంగం నిర్ణయం తీసుకోనుంది.

సర్పంచ్ ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే?

గ్రామపంచాయతీ పాలకవర్గాలు 2019లో ఏర్పడ్డాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీతో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం తీరనుంది. పదవీకాలం ముగిసే మూడు నెలల ముందుగానే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలి. ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది నియమాకం వంటి ప్రధాన పనులు చేపట్టాలి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి జిల్లా యంత్రాంగానికి లేఖలు అందాయి. అయితే ఓటర్ల జాబితాకు అధికారుల నియమాకంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలు లేనట్టేనని ప్రజాప్రతినిధుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.



శాస్త్రోక్తంగా నాగవల్లీ దళార్చనలు

•7లో..



• డీసీపీ తీన్మార్ డ్యాన్స్

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ పోలీస్ అధికారుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ రాజేష్‌చంద్ర పోలీస్ అధికారులతో తీన్మార్ డ్యాన్స్ వేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కే.జెండగే, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాతా శిశు సేవలు సక్రమంగా అందించాలి

డీఎంహెచ్‌వో పరిపూర్ణచారి

మోటకొండూర్, జనవరి 9: మాతా, శిశు ఆరోగ్య సేవలను సక్రమంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పరిపూర్ణాచారి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సాధారణ ప్రసవాలు పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి విజయ్, జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్‌రెడ్డి, ఎస్తేర్ రాణి, ప్రవీణ్, ఆశాకార్యకర్తలు కవిత, రమ, సావిత్రి, పద్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో పరిపూర్ణచారి





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శౌలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్‌ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శౌలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్‌ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

కలకోవలో ట్రాక్టర్ బోల్తా

15 మంది కూలీలకు గాయాలు



రోడ్డు పక్కన బోల్తా పడిన ట్రాక్టర్

మునగాల, జనవరి 9: డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో 15మంది కూలీలకు గాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కలకోవ గ్రామానికి చెందిన 25మంది కూలీలు, ఊరికి రెండు కిలో మీటర్ల దూరం ఉన్న జగన్నాథపురం గ్రామంలో నాలుగు రోజులుగా మిర్చి కూలికి ట్రాక్టర్‌పై వెళ్తున్నారు. మంగళవారం ఉదయం వారు కూలికి వెళ్లి, సాయంత్రం రైతు ట్రాక్టర్‌పై తిరిగి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ ట్రాక్టర్‌ను అతి వేగంగా నడపడంతో కొత్తగా వేసిన రోడ్‌లో కల్వర్ట్‌కు ఢీకొట్టి అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ ట్రాలీలో కూర్చున్న 25మంది కూలీలు చెల్లాచెదురుగా ఎగిరిపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, 10మందికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కుడముల సావిత్రమ్మ, వీరమ్మ, భద్రమ్మ, తిరపమ్మ, విజయలక్ష్మి, యమున సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బీబీనగర్, జనవరి 9: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఓల్డ్‌అల్వాల్ చంద్రపూర్ కాలనీకి చెందిన గంద్ర సుమంత్(40) వృత్తి రీత్యా వ్యాపారి. సోమవారం సాయంత్రం పని నిమిత్తం టీఎస్21 జే 6664 నెంబర్ గల స్కూటీపై భువనగిరికి వచ్చాడు. పని ముగించుకుని అదే రోజు రాత్రి తిరిగి ఇంటికి బయలుదేరగా మార్గమధ్యలో బీబీనగర్‌లోని మాధవరెడ్డి విగ్రహం సమీపంలో వరంగల్ డిపోకు చెందిన టీఎల్ 03జడ్ 0506 నెంబర్ గల సూపర్ లగ్జరీ బస్సు ఢీకొట్టింది. స్కూటీతో పాటు సముంత్ ఎగిరి రోడ్డుపై పడడంతో తలకు గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సుమంత్ తండ్రి సుగుణారావు ఫిర్యాదు మేరకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ రుద్రవు కుమారస్వామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్‌గౌడ్ తెలిపారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



హాలియా, జనవరి 9: ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నల్లగొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పరిశాల శ్వేత రుజువు చేసి జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది. నిరుపేద కుటుంబానికి చెందిన శ్వేత చిన్నతనంలోనే రోడ్డు ప్రమాదంలో తండ్రి నాగరాజును కోల్పోయింది. తల్లి లక్ష్మి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. శ్వేతతోపాటు చెల్లి, తమ్ముడు ఉన్నారు. వీరు వేర్వేరు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్నారు. శ్వేత కట్టంగూర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. క్రీడలపై శ్వేతకు ఉన్న ఆసక్తిని గమనించిన పాఠశాల పీడీ అబీద్ అమెను క్రికెట్‌లో ప్రోత్సహించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రం అహ్మాబాద్‌లో నిర్వహించనున్న 67వ జాతీయ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ అండర్-19 విభాగంలో క్రికెట్ పోటీల్లో ఆడనుంది.

అడ్మిట్‌కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవాలి

పెద్దవూర, జనవరి 9: జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 20న నిర్వహించనున్న ఎంపిక పరీక్ష పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను సంబంధిత వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని జవహర్ నవోదయ చలకుర్తి ప్రిన్సిపాల్ ఆర్.నాగభూషణం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్: 7794037457 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల పెంపు

వేములపల్లి, జనవరి 9: తెలంగాణ ఓపెన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువును ఈ నెల 11 వరకు మరోసారి పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ భూక్యాలక్ష్మణ్‌నాయక్, మంగళవారం తెలిపారు. చదువు మధ్యలో మానేసినవారు పదో తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పదో తరగతి పాసైన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. పదో తరగతిలో అడ్మిషన్ల కోసం రికార్డ్ షీట్, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణపత్రం, పాస్ ఫొటోలు, ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం పదో తరగతి టీసీ, మెమో, కుల ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, పాస్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9951190467లో సంప్రదించాలని కోరారు.



శాస్త్రోక్తంగా నాగవల్లీ దళార్చనలు

● వైభవంగా ధనుర్మాస పర్వాలు ● నిత్యాదాయం రూ.18.78 లక్షలు ● దక్షిణావృత శంఖాలతో పంచాభిషేక పూజలు



లక్ష్మీనృసింహుల నిత్యతిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



మంగళహారతులు పడుతున్న మహిళా భక్తులు

యాదగిరిగుట్ట, జనవరి 9: యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహస్వామి పుణ్య క్షేత్రంలో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి నాగవల్లీ దళార్చనలు, స్వామికి నిత్యపూజలు మంగళవారం శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణు పుష్కరిణి చెంత ఆంజనేయస్వామిని వేదమంత్రాలతో పంచామృతాభిషేకం చేసిన పూజారులు సింధూరం, వివిధ రకాల పూలమాలలతో అలంకరించారు. హనుమంతుడి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు చేసి బూరెలు, వడలు, బెల్లం పానకం, వడపప్పు, అరటి పండ్లు నివేదించి భక్తులకు వితరణ చేశారు. ముందుగా ప్రధానాలయంలోని స్వయం భువులను సుప్రభాతంతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య తిరుకల్యాణం ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరస్వామికి, మహా మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు, మాస శివరాత్రిని పురస్కరించుకొని సాయంత్రం సమయంలో వేద మంత్ర పఠనాలతో దక్షిణావృత శంఖాలతో పంచాభిషేక పూజలు నిర్వహించిన పూజారులు వివిధ రకాల పూలు, బిల్వపత్రాలతో అర్చనలు చేశారు. అనుబంధ పాతగుట్ట ఆలయంలో పుష్కరిణి, ప్రధానాలయంలోని, కొండపైన శివాలయంలోని ఆంజనేయ స్వామిని ఆరాధిస్తూ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.18,78,702 ఆదాయం సమకూరినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు. అదేవిధంగా యాదగిరిగుట్ట దేవస్థాన నిర్వహణలోని సంస్కృత విద్యాపీఠం విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన అరుందతి అగర్వాల్ తెల్ల చొక్కాలు, హైదరాబాద్ ఒమేగా ఆస్పత్రి ప్రతినిధి టి. శ్రీకాంతారావు టవళ్లు, పంచెలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతపట్ల జానకమ్మ, అధ్యాపకులు భాస్కర్, మురళి తదితరులు ఉన్నారు.

నేటి నుంచి నీరాటోత్సవాలు

యాదగిరిక్షేత్రంలో ఆండాళ్ అమ్మవారి ధనుర్మాస పర్వాలు వైభవంగా కొనసాగాయి. ప్రభాతవేళ ప్రధానాలయ ఉత్తర దిశలోని మొదటి ప్రాకార మండపంలో ఆండాళ్ అమ్మవారిని కొలుస్తూ ఆచార్యులు తిరుప్పావై పాశుర పఠనం జరిపి వైభవాన్ని భక్తులకు వివరించారు. అమ్మవారిని ఆరాధిస్తూ మహిళా భక్తులు మంగళనీరాజనాలు పాడారు. బుధవారం నుంచి స్వామి సన్నిధిలో నీరాటోత్సవాలకు శ్రీకారం పలకనున్నారు. ధను ర్మాసోత్సవాల్లో భాగంగా ఆండాళ్ అమ్మవారిని పెళ్లి కూతురుగా అలం కరించి నీరా టోత్సవాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆలయ సంప్రదాయం. నేటినుంచి ఐదు రోజుల పాటు కొనసాగనున్న నీరా టోత్సవాల్లో చివరి రోజు ఆండాళ్ అమ్మవారు శ్రీరంగనాథుడిని పరిణయ మాడడంతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి.

కట్టుకున్నోడే కాలయముడయ్యాడు

● వేడుకున్నా కరుణించలేదు ● బలవంతంగా పురుగుల మందు తాగించిన భర్త ● చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచిన మహిళ

మద్దిరాల, జనవరి 9: కట్టుకున్నోడే ఆమె పాలిట కాలయముడయ్యా డు. 20 ఏళ్ల పాటు కష్టసుఖాలు పంచుకున్న ఇల్లాలిని కనికరం లేకుండా చంపేశాడు. తనను చంపొద్దని వేడుకున్నా ఏ మాత్రం కరుణ చూపలేదు. ఈ దాష్టీకానికి కొందరి సహకారం తీసుకుని భార్యను కడతేర్చాడు. సోమవారం రాత్రి సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం కేంద్రంలో ఈ అమానవీయ సంఘటన జరిగింది. ఏఎస్‌ఐ నాగయ్య , బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల గ్రామానికి చెందిన కుంచం వెంకన్నతో అదే గ్రామానికి చెందిన కళమ్మ(48)కు 20ఏళ్ల వివాహమైంది. కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగించే వీరికి కుమారుడు సింహాద్రి ఉన్నాడు. సొంతంగా ట్రాక్టర్ నడుపుకుంటున్న కుమారుడికి రెండేళ్ల క్రితం వివాహం చేశారు. తన ట్రాక్టర్‌ను పత్తి విక్రయాలకు వినియోగిస్తుంటాడు.

ఏడాదిగా భార్యాభర్తల మధ్య ఘర్షణ

మద్దిరాల గ్రామం మండల కేంద్రంగా ఏర్పడడంతో ఈ దంపతులు గ్రామంలోని రోడ్డు పక్కన రెండు గుంటల భూమి కొనుగోలు చేసి ఇల్లు, రెండు షట్టర్లు నిర్మించారు. అందుకోసం రూ.20లక్షలు అప్పు తేవడంతో, ఒక షట్టర్‌ను విక్రయించాలని వెంకన్న నిర్ణయించుకున్నాడు. ఈ విషయంలో ఏడాదిగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పటినుంచి కళమ్మ, కుమారుడు సింహాద్రి, కోడలు కలిసి ఒక షట్టర్‌లో, భర్త వెంకన్న మరో షట్టర్‌లో వేర్వేరుగా నివాసం ఉంటున్నారు. కోడలు ప్రసవం నిమిత్తం పుట్టింటికి వెళ్లగా, తల్లీకుమారులు మాత్రమే ఉంటున్నారు. వెంకన్న అదే గ్రామానికి చెందిన చామకూరి నారాయణకు భార్య, కుమారుడికి తెలియకుండా ఒక షట్టర్‌ను సంవత్సరం క్రితమే రూ.15లక్షలకు విక్ర యించాడు. విషయం తెలిసిన కళమ్మ, సింహాద్రి వెంకన్నతో గొడవ పడ్డారు. విక్రయించిన తాలూకు కాగితాలపై సంతకం చేయాలని నారాయణ వెంకన్నపై ఒత్తిడి చేస్తున్నాడు. ఈ క్రమంలో కళమ్మ కుమారుడు కుంచం సింహాద్రి సోమవారం ఉదయం పత్తి విక్రయించడానికి తిరుమలగిరికి వెళ్లి సాయంత్రం వరకు అక్కడే ఉన్నాడు. సింహాద్రి స్నేహితుడు తాళ్లపల్లి అంజయ్య ఫోన్ చేసి మీ అమ్మ గడ్డి మందు తాగిందని, చికిత్స నిమిత్తం సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారని చెప్పాడు. సింహాద్రి వెంటనే సూర్యాపేటకు చేరుకున్నాడు.



కళమ్మ (ఫైల్)

సాయంత్రం ఇంటికి వచ్చి మూకుమ్మడిగా దాడి..

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కళమ్మ కుమారుడు సింహాద్రితో మాట్లాడింది. 'నువ్వు పత్తిని విక్రయించడా నికి తిరుమలగిరికి వెళ్లగానే మీనాన్న వెంకన్న, గ్రామానికి చెందిన చామ కూరి నారాయణ(షట్టర్ కొనుగోలు చేసిన వ్యక్తి), అతని అన్న చామకూరి మల్లయ్య, స్నేహితుడు కుంచం లింగయ్య, గ్రామానికి చెందిన కసనబోయిన రాజ్యం, ఆమె భర్త వెంకన్న ఇంటికి వచ్చారు'. అని చెప్పింది. వెంకన్న, చామ కూరి నారాయణకు షట్టర్‌ను విక్రయించాడని, కాగితాలపై సంతకం చేయాలని తనను బెదిరించారని చెప్పింది. తాను సంతకం చేయబోనని చెప్పి కూలి పనులకు వెళ్లానని కుమారుడితో చెప్పింది. తాను సాయంత్రం ఇంటికి రాగానే కసనబోయిన రాజ్యం, ఆమె భర్త వెంకన్న ఇంట్లోకి జొర బడ్డారని, రాజ్యం, వెంకన్న కింద పడేశారని చెప్పింది. వేడుకున్నా వెంకన్న(కళమ్మ భర్త) తన నోట్లో గడ్డిమందు పోశాడని, రాజ్యం కూడా మందు డబ్బా తీసుకొని నోట్లో పురుగుల మందు పోసిందని చెప్పింది. ఈ సమయంలో చామకూరి నారాయణ, చామకూరి మల్లయ్య, కుంచం లింగయ్య ఇంటి బయట కాపలాగా ఉన్నారని కుమారుడితో చెప్పింది. తాను గట్టిగా కేకలు వేయడంతో ఇంటి పక్కన ఉన్న వల్లపు రమేష్, కట్ట కోజు నాగరాజు, ఉల్వని వెంకటనారాయణ వచ్చి తనను వెంటనే ఆస్పత్రికి తీసుకొచ్చారని కుమారుడికి చెప్పింది. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం కళమ్మ మృతిచెందింది. కుమారుడు సింహాద్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ నాగయ్య తెలిపారు. భర్త వెంకన్నను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వెంకన్నకు సహకరించిన వారిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

సూర్యాపేట డిపోలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

● టీఎంయూ నేతలు తనను అగౌరవపర్చారని మనస్తాపం

సూర్యాపేట అర్బన్, జనవరి 9: మరో యూనియన్ సభ్యులు తనను అగౌరవపర్చారని ఓ ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం చేశాడు. మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఈ సంఘటన జరిగింది. ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్టీసీ కార్మి కులకు సూర్యాపేట డిపోలో వనభోజనాల కార్య క్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఆర్టీసీ అధికారుల ఎదుట కాంగ్రెస్ అనుబంధ నేషనల్ మజ్దూర్ యూనియన్ సభ్యుడైన డ్రైవర్ రవికుమార్, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కార్మికులకు రావల్సిన పీఆర్సీ పెండింగ్‌లో ఉందని, ఓఆర్(ఆక్యుపెన్సీ రేషియో)పెంచాలని అధికారులు ఆ సమయంలో ఒత్తిడి తెచ్చారని, ఆన్‌లైన్‌లో లీవ్‌లకు దరఖాస్తు చేసుకున్నా అధికారులు తిరస్కరించారని తెలిపారు. గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఏమిటని, బీఆర్ఎస్ అనుబంధ యూనియన్ టీఎంయూ సభ్యులు అడ్డుకున్నారు. ఆయా యూనియన్ల సభ్యులు పరస్పరం దూషించుకోవడంతో మనస్తాపం చెందిన రవికుమార్ డిపో నుంచి బయటికి వెళ్లి వాటర్ బాటిల్‌లో పెట్రోల్ తెచ్చు కొని ఆత్మహత్యాయత్నం చేశారు. అక్కడే ఉన్న ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకొని పెట్రోల్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

సూర్యాపేట డిపోలో బీఆర్ఎస్ పాలన : డ్రైవర్ రవికుమార్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతుంటే సూర్యాపేట డిపోలో బీఆర్ఎస్ పాలన నడుస్తోందని రవికుమార్ ఆవేదనవ్యక్తం చేశారు. ఇష్టాగోష్టి సందర్భంగా అధికారులకు తమ సమస్యలు చెబుతుండగా, కొంతమంది బీఆర్ఎస్ అనుబంధ నాయకులు తమను అడ్డుకుని అగౌరవపర్చారన్నారు. రాష్ట్రంలో మరె క్కడా లేనివిధంగా డ్రైవర్లకు ఇక్కడే టిమ్ సర్వీసు ఇస్తున్నారన్నారు. లీవ్‌ల కోసం సూర్యా పేట డిపో సీఐ నారాద్రిని సంప్రదించినా ఇవ్వడంలేదన్నారు. సీఎల్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా తిరస్కరిస్తున్నారని తెలి పారు. తమ కష్టాలను అధికారులకు చెప్పనీయకుండా స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి అనుచరులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. తన చావుతోనైనా డిపో బాగు పడుతుందని ఆత్మహత్యాయత్నం చేశానన్నారు.



పెట్రోల్ బాటిల్ లాక్కుంటున్న భద్రతా సిబ్బంది

గతంలోనూ ఆత్మహత్యాయత్నం

బీఆర్ఎస్ పాలనలో 2019 అక్టోబరులో 17రోజులు పాటు సకల జనుల సమ్మె జరిగింది. ఈ సమ్మెలో భాగంగా డ్రైవర్ రవికుమార్ ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రస్తుతం మరోసారి ఆత్మహత్యాయత్నం చేశాడు.

డిండి ప్రాజెక్టు షెట్టర్ నుంచి నీరు లీకేజీ

● నెల రోజుల్లో 0.3 అడుగుల నీరు వృథా ● మరమ్మతులు చేసిన ఆరు నెలలకే మళ్లీ లీకేజీ ● రైతుల్లో ఆందోళన

డిండి, జనవరి 9: నల్లగొండ జిల్లా డిండి ప్రాజెక్టు నుంచి నెల రోజులుగా నీరు లీకేజీ అవు తోంది. ప్రాజెక్టు ఎడమ కాల్వ వైపు ఉన్న మూడు షెట్టర్లలో మొదటి షెట్టర్ నుంచి నెల రోజులుగా నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో 12,500 ఎకరాలు సాగవుతోంది. ఆరు నెలల క్రితం ఈ షెట్టర్లకు మరమ్మతులు చేయగా, కొద్దికాలానికే లీకేజీ మొదలైంది. ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం 36 అడుగులు(2.4 టీఎంసీలు) కాగా నెల రోజుల క్రితం 34.2అడుగుల మేర నీటి నిల్వ ఉంది. లీకేజీతో 0.3అడుగుల నీరు వృథాగా పోవటంతో ప్రస్తుతం 33.9అడుగుల మేర నీటి నిల్వ ఉంది.





గత ఏడాది జూన్‌లో షెట్టర్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది (ఫైల్), మొదటి షెట్టర్ నుంచి లీకవుతున్న నీరు

మరమ్మతులు చేసినా..

డిండి ప్రాజెక్టు ఎడమ కాల్వ వైపు మూడు షెట్టర్లను ఏర్పాటుచేశారు. నీళ్ల లేకపోవటంతో గత ఏడాది నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నీటిని డిండి ప్రాజెక్టుకు అనుసంధానం చేసి కొంతమేర నింపారు. కొన్నేళ్లుగా షెట్టర్ల నుంచి నీరంతా లీకేజీ అవుతూ వృథాగా వాగుల్లోకి వెళతోంది. లీకేజీ నివారణలో భాగంగా నీటి వృథాను అరికట్టేందుకు గోనె సంచుల బస్తాలు వేసి కొంతమేర అదుపు చేశారు. కొద్దికాలం తర్వాత రైతుల విజ్ఞప్తి మేరకు షెట్టర్ల మరమ్మతుల కోసం నీటి పారుదల శాఖ టెండర్లను పిలిచింది. టెండర్లను దక్కించుకున్న స్వప్న కన్‌స్ట్రక్షన్ కంపెనీ పనులు చేపట్టింది. గతేడాది జూన్ 27న షెట్టర్లను తీసి రబ్బరు సీలుతో పాటు గేర్ బాక్సులు, ఇతరత్రా మరమ్మతులు పూర్తి చేసింది. ఇందుకోసం రూ.15 లక్షలు ఖర్చు చేశారు. అయితే పనులు పూర్తి చేసిన ఆరు నెలలకే మొదటి షెట్టర్ నుంచి లీకేజీ మొదలైంది. ఈ సీజన్‌లో ప్రాజెక్టు పరిధి లోని 12,500 ఎకరాలకు సాగునీటిని విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈ తరుణంలో నీళ్ల లీకేజ్ అవుతుండడం ఆందోళన కలిగిస్తోందని రైతులు అంటున్నారు. షెట్టర్ నుంచి నీటి లీకేజీపై ప్రాజెక్టు జేఈఈ ఫయాజ్‌ను వివరణ కోరగా స్వప్న కన్‌స్ట్రక్షన్ కంపెనీని సంప్రదించి నీటి లీకేజీని అదుపు చేయిస్తామన్నారు. పనుల్లో నాణ్యత లేకపోవడం వల్లే లీకేజీ అవుతుందని రైతుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అప్పులు తీర్చలేక ఇన్ని రోజులుగా బయటకు రాలేదు

● నాకు రూ.300కోట్లు ఉన్నాయని ప్రచారం చేశారు
● అందులో వాస్తవం లేదు.. నాకన్నీ అప్పులే మిగిలాయి
● 'దళితబంధు' యూనిట్లను సర్పంచ్, ఎంపీటీసీలే చెరొకటి తీసుకున్నారు
● ఇలా అయితే ప్రజల్లో వ్యతిరేకత రాదా..?
● కాంగ్రెస్ నేతలు కసితో పనిచేశారు.. మనం సరదాగా పనిచేశాం
● నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్, జనవరి 9: అప్పులు తీర్చలేక ఇన్ని రోజులుగా బయటకు రాలేదని తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టెస్కాబ్) వైస్ చైర్మన్, నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువన గిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ కార్యక ర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్ని కల్లో బూత్‌స్థాయిలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిదానికంటే, మనమే మంచిగా ఇచ్చాం.. కానీ ఓడిపోయాం.. ఎందుకు అలా జరిగిందో ఆలోచించుకోవాలన్నా రు. ఈ రోజు ఎన్ని అప్పులు ఉన్నాయో నాకే తెలుసు.. రూ.100 కోట్లు న్నాయి.. రూ.300 కోట్లు ఉన్నాయని ప్రచారం చేశారు, కానీ అందులో వాస్త వం లేదన్నారు. తన వద్ద డబ్బులు లేక 45రోజులు అప్పులు తీర్చడానికే సమయం కేటాయించానని అన్నారు. నేను ఎక్కడెక్కడ అప్పులు తెచ్చానో నాకే తెలుసు, ఇక్కడ సమావేశంలో పాల్గొన్న చాలా మంది నాకు అప్పులి చ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు ఒక్క ఓటు వేస్తే.. ఇద్దరం కూడా కలిసి పనిచేశామని చెప్పారు. నియోజకవర్గంలో ఎంతో మందికి పదవులు ఇచ్చాం. ఎంతో మందిని సర్పంచ్‌లను చేశాం.. ఎంపీటీ సీలు, మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు.. ఇలా ఎన్నో పదవులు ఇచ్చాం, అయినా వారే ఇతర పార్టీలోకి వెళ్లిపోయారని అన్నారు. పదేళ్లలో నీతి నిజాయితీతో పనిచేశామని, ఎక్కడా కూడా చిన్న చిన్న పొరపాట్లు చేయలేదన్నారు. ఎవ రికీ లాభం చేయకపోయినా, నష్టం మాత్రం చేయలేదన్నారు. మన పార్టీల నుంచి ఇతర పార్టీలకు ఎవరైనా పోయినా వారి మీద కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. పోలీసులను అసలే ఉపయోగించుకోలేదన్నారు. ప్రభుత్వ పథకాల విషయానికొస్తే గ్రామానికి నాలుగు దళితబంధు యూనిట్లు మంజూరైతే ఒకటి సర్పంచ్, మరొకటి ఎంపీటీసీ తీసుకున్నారు.. ఇలా అయితే ప్రజల్లో వ్యతిరేకత రాదా..? దళితబంధు కార్యకర్తలకు ఇచ్చామా.. ఎంపీపీలు గాని, జడ్పీటీసీలుగాని ఒకసారి ఆలోచించాలని చెప్పారు. ఇలా అయితే ఎలా గెలుస్తామని చెప్పారు. కాంగ్రెస్ వాళ్లు 10 సంవత్సరాలు ఆక లితో ఉన్నారు కాబట్టి వారు కసితో పనిచేశారు.. మనం సరదాగా పనిచేశా మని చెప్పారు. కేసీఆర్ పథకాల వల్ల ఇప్పటికే జనం కేసీఆర్‌నే కోరుకుంటు న్నారు. ఆయనను తప్పు పట్టడానికి ఏం లేదన్నారు. సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

90రోజుల్లో హామీలన్నింటినీ అమలు చేస్తాం

● ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం), జనవరి 9: జరిగిన శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరుగ్యారంటీలను 90రోజుల్లో అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 34 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మీ పథకం వరం లాంటిదని, మైనర్లుగా ఉన్న ఆడపిల్లలకు వివాహాలు చేయకుండా ఆపడానికి ఈపథకం కొంత దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఇప్పటికీ రెండు అమలు చేయగా సంక్రాంతి పండుగ కానుకగా మరో రెండు పథకాను ప్రభుత్వం అమలు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం నూతనంగా 1050 బస్సులను కొనుగోలు చేసిందని, ఆలేరు నియోజకవర్గంలో గతంలో రద్దుచేసిన బస్సులను పునరుద్ధరించి, ప్రతి గ్రామానికి బస్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారానికి కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముందుగా ఉప్పలపహాడ్ లో ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, వైస్ ఎంపీపీ బి.పద్మ, తహసీల్దార్ జలజ కుమారి, ఎంపిడివో నిరంజన్, సర్పంచ్ జె.నగేష్, ఎంపీటీసీ వై.కవితాఇంద్రారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జె.శేఖర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం)లో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ విప్ అయిలయ్య

ఆలేరు రూరల్: గడపగడపకు ప్రభుత్వ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆలేరులోని షాదీఖానాలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు గుత్త శమంతారెడ్డి, చింతలఫణి సునీత, సంగు భూపతి, ఎంపీటీసీ అరె ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు వెంకటేశ్వర్‌రాజు, శ్రీకాంత్ ఉన్నారు. తమ భూమిని తమకు అప్పగించాలని కోరుతూ ఆలేరుకు చెందిన దళిత మహిళలు ఎమ్మెల్యే అయిలయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆలేరు, రెవెన్యూలోని సర్వే నెంబర్ 227 నుంచి 1045, 1090, 1092, 1093 లలో 60 మంది దళిత కుటుంబాలకు చెందిన 131 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం దళిత కుటుంబాలకు ఇచ్చిందని, ఆ భూమిని బీఆర్ఎస్ నాయకులు, ఆలేరు మునిసిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత అండతో విమానాశ్రయం పడుతుందని మభ్యపెట్టి, భయపెట్టి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. తమకు తెలియకుండానే ఎల్‌వోసీ తీసుకువచ్చి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. అక్రమంగా తీసుకున్న భూములను తిరిగి తమకు అప్పగించాలని ఆ వినతిపత్రంలో మహిళలు కోరారు.

మోటకొండూర్ : నూతనంగా ఏర్పాడిన మోటకొండూర్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో 31 మంది అబ్ధి దారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో వీరస్వామి, సర్పంచ్ వడ్డేబోయిన శ్రీలత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి, నెమ్మని సుబ్రమణ్యం, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎలిమినేటి జంగారెడ్డి, మదర్‌గౌడ్, బాల్ద రామకృష్ణ పాల్గొన్నారు.

నాయకులు, పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్, జనవరి 9: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని, విభేదాలు వీడి ప్రజలతో కలిసి ఐకమత్యంగా ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత కోరారు. మంగళవారం మండలంలోని వంగపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారం కోల్పోయామని నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని, చిన్న చిన్న విభేదాలు ఉంటే వాటిని విడనాడి అందరం కలిసి పార్టీని బలోపేతం చేద్దామని అన్నారు. గతంలో శంకుస్థాపన చేసిన వాటన్నింటికీ జీవో ద్వారా నిధులు మంజూరయ్యాయని, వాటికి నిధులు లేక పనులు నిలిపేశారని, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖజానా ఖాళీ అయిందని అనడం పచ్చి అబద్ధమని అన్నారు. పదేళ్లు సీఎంగా పరిపాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా వాటిని అమలు చేసి ప్రజలందరికీ అందించారని తెలిపారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే కొంతమంది పార్టీనుంచి వెళ్లిపోయినట్లు ఆరోపణలు వచ్చాయని, తాలు గింజలు ఉంటే గాలికి రాలిపోతాయని, గట్టి గింజలు మొలకెత్తుతాయని తెలిపారు. అలాంటి వారే బీఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలని, వాళ్లే గులాబీ జెండాలు ఎగరేస్తారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమిని దృష్టిలో పెట్టుకుని చేసిన తప్పును సరిదిద్దుకొని అందరూ కలిసిపోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, ఏ పథకం ఎక్కడ రాయాలో తెలియకుండా ప్రజలందరూ ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో పార్టీ తరపున ఎవరు నిలబడ్డా అందరం కలిసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడుస్తున్నప్పటికీ రైతు బంధు పథకంతో రైతులకు డబ్బులు చెల్లించలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో భువనగిరి ఎంపీ టికెట్ తమకు కేటాయిస్తే పోటీచేసేందుకు సిద్ధమని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ బిక్కునాయక్ మాట్లాడారు. సమావేశంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతి, మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, జడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

12నుంచి జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు



మైదానాన్ని పరిశీలిస్తున్న నిర్వాహకులు

భువనగిరి టౌన్, జనవరి 9: భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 12, 13, 14వ తేదీల్లో నిర్వహించనున్న సంక్రాంతి సంబురాలు జిల్లా స్థాయి గ్రామీణ క్రీడల ఏర్పాట్లను నిర్వాహకులు మంగళవారం పరిశీలించారు. మైదానం చదను, శుభ్రం పనులను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరుగనున్న వేడుకల్లో జిల్లా ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. పరిశీలించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, అందె శంకర్, నిర్వాహకులు అమిద్ పాషా, రత్నపురం శ్రీనివాస్, కస్తూరి పాండు, పుట్ట రవి, హీరేకార్ అమర్‌నాథ్ పాల్గొన్నారు.

'వికసిత భారత్'పై జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు

భువనగిరి టౌన్, జనవరి 9: నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో 'మై భారత్ వికసిత భారత్-2047' అంశంపై జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల ఉపన్యాసాలు అందరినీ ఉత్సాహపరిచాయి. పోటీల్లో అఫ్రాన్ అఫ్రీద్ (ప్రథమ బహుమతి), సైదా సమీహ (ద్వితీయ బహుమతి), స్నేహ భాను (తృతీయ బహుమతి), శివాణి (కన్సోలేషన్ బహుమతి) సాధించారు. జిల్లా ప్రథమ బహుమతి సాధించిన అఫ్రాన్ అఫ్రీద్ రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. నిర్వాహకులు కొండా నాయక్, కరుణ్, అంబేడ్కర్, అంజనేయులు, మురళి, భవానీ, సంపత్, కొడారి వెంకటేష్ పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రికి సొంత భవనం నిర్మిస్తాం

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బోయ రామచందర్

చౌటుప్పల్ టౌన్/ చౌటుప్పల్ మునిసిపాలిటీ, జనవరి 9: చౌటుప్పల్ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రికి సొంత భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ లోని ఈఎస్ఐ ఆసుపత్రికి సొంత భవనం నిర్మించాలని, అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్ మంగళవారం మునుగోడు లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేసి, సమస్యను వివరించారు. ప్రస్తుతం ఈఎస్ఐ ఆసుపత్రి అద్దె భవనంలో నడుస్తోందని, కార్మికులకు వైద్యులు అందుబాటులో ఉండడం లేదని రామచంద్రం తెలిపారు. ఇరుకైన అద్దె భవనంలో కార్మికులకు వైద్య సేవలు అందడం లేదని, ఆసుపత్రికి ప్రభుత్వ స్థలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని ఆయన కోరారు. లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం 25 కిలోమీటర్ల దూరంలోని రామన్నపేటలో ఉండడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు చౌటుప్పల్‌లో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. చౌటుప్పల్ ప్రాంతంలోని సుమారు 100 వివిధ రకాల పరిశ్రమలలో 10వేల మంది కార్మికులు పని చేస్తున్నారని ఆయన వివరించారు. రామచందర్ అందించిన వినతి పత్రానికి స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెంటనే తగిన చర్యలు తీసుకున్నారు. సంబంధిత శాఖ ల అధికారులకు సిఫారస్ లేఖలను పంపించారు. ఇదిలా ఉండగా చౌటుప్పల్ మునిసిపాలిటీలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఊదరి పుష్పమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సిఫార్సు చేయగా మంజూరైన రూ.1,50,000 ఎల్‌వోసీ చెక్కును ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉబ్బు వరమ్మవెంకటయ్య, అంతటి విజయలక్ష్మీబాలరాజు, కాంగ్రెస్ మునిసిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, నాయకులు కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, ప్రకాష్ పాల్గొన్నారు.

సకాలంలో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి



దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి రూరల్/ భూదాన్‌పోచంపల్లి/ తుర్కపల్లి, జనవరి 9: ప్రజా పాలన గ్రామ సభల్లో వచ్చిన అభయ హస్తం దరఖాస్తులను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆరు గ్యారంటీ పథకాలను సంబంధించిన వచ్చిన దరఖాస్తుల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి మండలంలోని 34 గ్రామ పంచాయతీల పరిధిలో 16,790 దరఖాస్తులను స్వీకరించామని అందులో గత రెండు రోజులుగా చేపట్టిన ప్రక్రియలో సిరివేణికుంట, కేసారం, పచ్చర్లబోడుతండా, బాలంపల్లి, వడాయిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో వందశాతం ఆన్‌లైన్ నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో బి.శ్రీనివాస్ రావు, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి ఉన్నారు.

● ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను అప్రమత్తంగా ఉండి వేగవంతంగా పూర్తి చేయాలని భూదాన్‌పోచంపల్లి తహసీల్దార్ బి.వీరాబాయి అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో అభయహస్తం ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు నాగేశ్వర్‌రావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, సర్వేయర్ సాయి పాల్గొన్నారు.

తుర్కపల్లి: గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ దేశ్యా పర్యవేక్షణలో ముమ్మరంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తున్నారు. మండలంలోని 31 పంచాయతీల నుంచి 11,993 దరఖాస్తులు రాగ ఈ దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు చేయడానికి గాను పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్లు కార్యాలయం సిబ్బందిని కలుపుకొని 30 మంది పని చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు సీతారాములు

చౌటుప్పల్ టౌన్, జనవరి 9: ప్రజా సమస్యలపై ఉద్యమాలను సాగిస్తూ, సీపీఎంను మరింతగా బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎస్. వీరయ్యలు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో రెండు రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి శిక్షణా తరగతులను మంగళవారం చెరుపల్లి సీతారాములు పార్టీ జెండాను ఎగుర వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అనుసరించిన అప్రజాస్వామిక విధానాలతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పొంచి ఉన్న బీజేపీ మతోన్మాద ముప్పును నిలువరించడానికి సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను సాగిస్తున్నామని ఆయన తెలిపారు. అక్షింతల పేరుతో మతోన్మాద విధానాన్ని పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ వాడుకోవాలని చూస్తోందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి వెంకట్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బూరుగు కృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అనురాధ, కె.నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, కె.మల్లేశం, మేక అశోక్ రెడ్డి, మంగ నర్సింహులు, మునిసిపాలిటీ, మండల కార్యదర్శులు బండారు నర్సింహ, దండ అరుణ్ కుమార్, కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని కొయ్యలగూడెం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ, దివీస్ సీఎస్ఆర్ ఇంచార్జి వెంటకరాజు ఉన్నారు.

మోత్కూరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 10న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో పి.మనోహర్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మోత్కూరు : పట్టణంలో వివిధ సంఘాల క్యాలెండర్లు, డైరీలను ఆయా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని మోత్కూరు ఎస్టీవో టి.కౌసల్య, పట్టణ పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను మునిసి పల్ కమిషనర్ సి.శ్రీకాంత్, టీపీయూఎస్ క్యాలెండర్‌ను సం ఘం మండల అధ్యక్షుడు కత్తుల ప్రమోద్‌కుమార్ ఆవిష్కరించారు.

గుండాల: మండల కేంద్రంలోని శిర్డీసాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలు ముగిసాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాకు కాగడ హారతి, క్షీరాభిషేకం, మంటప పూజ హోమం, సామూహిక సాయి సత్యవ్రతం, పూర్ణాహుతి, తీర్థప్రసాదాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించారు.

గుండాల: సావిత్రిబాయి పూలే వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఆదర్శ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు.

చౌటుప్పల్ మునిసిపాలిటీ : పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సందర్శించారు. పాఠశాల చుట్టూ మురుగునీరు నిలవడంతో దోమల బెడద అధికంగా ఉందని విద్యార్థునులు చెప్పారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేలు గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన గుత్త శేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. చైర్మన్‌గా ఎన్నికైన శేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పూలమాలలు శాలువాలతో సన్మానించారు.

సంస్థాన్‌నారాయణపురం: మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు భువనగిరి పార్లమెంటు సీటు ఇవ్వాలని బీఆర్ఎస్ సంస్థాన్ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు బిక్షం పార్టీ అధిష్టానాన్ని ఒక ప్రకటనలో కోరారు. మలిదశ ఉద్యమం ఆరంభం నుంచి ప్రభాకర్ ఉద్యమ నేత కెసిఆర్ అడుగులో అడుగై కలిసి పని చేశారని ఆయన అన్నారు.

రామన్నపేట: పట్టణంలోని చెన్నకేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవాలకు విచ్చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్విరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్ ఆహ్వానించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి స్వామివారి కల్యాణ మహోత్సవావ ఆహ్వాన పత్రికను అందజేశారు.

రామన్నపేట: బొడ్డు శ్రీరాములు మృతి కార్మిక సంఘానికి లోటు అని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సోములు అన్నారు. శ్రీరాములు మృతదేహంపై సీఐటీయూ ఆధ్వర్యంలో పూలమాల వేసి జోహార్లు అర్పించారు.

గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

● సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సర్పంచుల సంఘం నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచుల సంఘం నాయకులు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 9: గ్రామ పంచాయతీల్లో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురివి యాదయ్యగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని సర్పంచులు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో గత ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, లింకు రోడ్లు బిటి రోడ్లను యధావిధిగా కొనసాగిస్తూ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. కొవిడ్ సమయంలో గ్రామాల్లో రెండు సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక పోయామని, సర్పంచుల కాలపరిమితి జనవరి 31న ముగిస్తున్నందున గ్రామపంచాయతీలో ఎన్నికలు జరిగే వరకూ సర్పంచ్‌లకు అధికారాలు ఇవ్వాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎం.గణేష్ ముదిరాజ్, కవిత వెంకటేష్‌గౌడ్, గోవింద్ పాల్గొన్నారు.

డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల సమస్యను పరిశీలిస్తాం



మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అభ్యర్థులు

చౌటుప్పల్ టౌన్, జనవరి 9: డీఎస్సీ-1998 క్వాలిఫైడ్ అభ్యర్థుల సమస్యను పరిశీలిస్తామని పలువురు మంత్రులు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జనసమితి అధినేత కోదండరామ్‌ను మంగళవారం 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ యూనియన్ ఆధ్వర్యంలో అభ్యర్థులు కలిసి సమస్యను వివరించారు. 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగ నియమాకాలను చేస్తామని 2016లో అప్పటి సీఎం కేసీఆర్ పిలిపించి మోసం చేశారని, ఉద్యోగుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని తెలిపారు. ఈ డీఎస్సీలో క్వాలిఫై అయిన 2100 మంది అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించాలని ట్రిబ్యునల్‌తో పాటు హై కోర్టు, సుప్రీం కోర్టులు ఆదేశించినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని వారు వివరించారు. మంత్రులను కలిసిన వారిలో 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ యూనియన్ అధ్యక్షుడు బీఎన్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్‌కుమార్, సలహాదారుడు మన్నె నర్సింహారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

ఇసుక తరలింపును నిలిపివేయాలి



డీటీకి వినతి పత్రం అందజేస్తున్న కామునిగూడెం గ్రామస్థులు

ఆత్మకూరు(ఎం) జనవరి 9: ఇసుక రవాణాను తక్షణమె నిలిపివేయాలని ఆత్మకూరు(ఎం)గ్రామపంచాయతీ మధిరె కామునిగూడెం గ్రామస్థులు అధికారులను కోరారు. ఈమేరకు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ సఫియొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ కామునిగూడెం పక్కనున్న బిక్కేరు వాగునుంచి, కామునిగూడెం, కొరటికల్ గ్రామానికి చెందిన కొంతమంది దళారులు రోజు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. అధికారుల వద్ద రెండు ట్రిప్పులకు అనుమతులు తీసుకుని లెక్కకు మించి, ఇష్టానుసారంగా ఇసుక తరలిస్తున్నట్లు చెప్పారు. తక్షణమే ఇసుక రవాణాను అరికట్టాలని, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు ఇసుక దళారులకుఏలాంటి అనుమతులు ఇవ్వవద్దని, వినతి పత్రంలో కోరారు.

ప్రజా సంక్షేమం కోసం కేంద్రం కృషి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వలిగొండ, జనవరి 9: బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని వికసిత్ భారత్ యాత్ర కోఆర్డినేటర్ రాచకొండ కృష్ణ, టెలికం అడ్వైజరీ బోర్డు మెంబర్ దంతూరి సత్తయ్యగౌడ్ తెలిపారు. మండలంలోని లోతుకుంట గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ, బ్యాంక్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సురేష్, గ్రామ సర్పంచ్ రాచకొండ బచ్చయ్య, నాయకులు పుల్లయ్య, పాపయ్య, ఉదయ్, అంగన్‌వాడీ టీచర్, రాచకొండ విజయ, అరుణ ఉన్నారు.


ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

వలిగొండ, జనవరి 9: మండల కేంద్రానికి చెందిన మారగోని శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కృష్ణపర్ మంగళవారం నియామకపత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరంను పటిష్టం చేసి, ఉద్యమకారుల హక్కుల కోసం పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఖుర్షీద్‌పాషా

ఆలేరు రూరల్, జనవరి 9: ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మహ్మద్ ఖుర్షీద్ పాషా ఎన్నికయ్యారు. మంగళవారం ఆలేరులో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తిరునగరి శ్రీనివాస్, తోట మల్లయ్య, సామల సిద్దులు, ఉపాధ్యక్షులుగా మొరిగాడి మహేష్, కూళ్ల సిద్దులు, ప్రధాన కార్యదర్శిగా కొరుటూరి ఉపేందర్, కోశాధికారిగా సిరిగిరి స్వామి, సహాయ కార్యదర్శులుగా ఎలుగల కుమారస్వామి, సంపత్‌కుమార్ ఎన్నికయ్యారు.

కోతుల బెడదను నివారించాలి



మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

చౌటుప్పల్ మునిసిపాలిటీ, జనవరి 9: చౌటుప్పల్ పట్టణంలో విచ్చలవిడిగా జనావాసాల్లో సంచరిస్తున్న కోతుల బెడదను నివారించాలని విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మునిసిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కాలనీల్లోని ప్రజలు కోతుల భయంతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, అసోసియేషన్ అధ్యక్షులు మండలోజు సుభాష్‌చంద్రచారి, కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు డిల్లీ శంకర్‌రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు వీసం చంద్రారెడ్డి, కాలనీవాసులు పిల్లలమర్రి దామోదర్, నందగళ్ళ నాగరాజు, కొత్త వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి: మునిసిపల్ చైర్మన్

చౌటుప్పల్ పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలిగించకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. మునిసిపాలిటీలోని 16వ వార్డుల్లో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు ఆవుల యేసు, ఎజాస్ పాల్గొన్నారు.

క్రీడాపోటీలతో ప్రతిభ వెలుగులోకి: జడ్పీటీసీ శారద

మోత్కూరు, జనవరి 9: గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతీ ఏటా క్రీడా పోటీలు నిర్వహించినట్టయితే గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనాజిపురంలో నిర్వహిస్తున్న సుభాష్‌చంద్రబోస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఓటమితో కుంగిపోవద్దని, గెలుపుతో పొంగిపోవద్దని క్రీడాకారులకు సూచించారు. ఓటమి మరో విజయానికి మెట్టుగా భావించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల లక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ వంగాల సత్యనారాయణ, గోరుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.